వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక





| హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 119 | ఎడిటర్ : తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి | అక్టోబర్ 2024 | వెల : రూ 10/- |
|---|---|---|---|---|---|





## మూసీ ప్రాజెక్టు మూటల లెక్కలు

### సిఎం రేవంత్ ఢిల్లీ పర్యటనపై కెటిఆర్ విమర్శలు

హైదరాబాద్,
మూసీ ప్రాజెక్టు మూటల లెక్కలు చెప్పేందుకే ముఖ్యమంత్రి హస్తిన పర్యటనలు చేస్తున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఅర్ విమర్శించారు. పేద ప్రజలు గూడు చెదరగొట్టేందుకు ఢిల్లీలో తన భాసులతో మంతనాలు చేస్తున్నారని అరోపంచారు. సిఎం ఢిల్లీ పర్యటనలతో ప్రజలకు

-మిగతా 3 లో



## తీవ్రవాదం అంతానికి కలిసి పనిచేద్దాం


- ఛత్తీస్‌గఢ్ విజయం అందరికీ ప్రేరణ
- ఆయుధాలు వదిలేసిన 13 వేల మందికి పైగా మావోలు
- గరిజనులకు అభివృద్ధి పథకాలు చేర్చాలన్నదే లక్ష్యం
- మావోయిస్ట్ ప్రభావిత రాష్ట్రాల సమావేశంలో అమిత్ షా

న్యూఢిల్లీ,
మావోయిస్టు తీవ్రవాదం తుదిదశకు చేరుకుందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. మావోయిస్టు

-మిగతా 3 లో

## మాది ముమ్మాటికీ ప్రజా ఎజెండా

- ప్రభుత్వానికి వ్యక్తిగత ఎజెండా లేదు
- చెరువుల, నాలాల ఆక్రమనలు తొలగించాల్సిందే
- గత పదేళ్లలో నగరం చుట్టూ చెరువుల ఆక్రమణలు
- మూసీ సుందరకీరణలో పేదలకు న్యాయం చేస్తున్నాం
- విమర్శలే ఎజెండాగా విపక్షాలు పనిచేస్తున్నాయి
- డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క స్పష్టీకరణ



హైదరాబాద్,
తెలంగాణలో నాలాలు, చెరువులు అక్రమించి.. అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై రేవంత్ రెడ్డి సర్కార్ ఉక్కుపాదం మోపుతుంది. అందులోభాగంగా హైడ్రాను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే ఈ హైడ్రాపై విపక్షాలు

-మిగతా 3లో



## మాల్దీవులకు ఎల్లవేళలా భారత్ అండ

- అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు కు ప్రధాని హామీ
- ఇరు దేశాల మధ్య ఉన్నతస్థాయి భేటీలో పలు చర్చలు



న్యూఢిల్లీ, మాల్దీవులకు గతంలో మాదిరే భారత్ అండ ఉంటుందని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. అన్ని రంగాల్లో అండగా ఉంటామని అన్నారు. భారత ప్రధాని నరేంద్రమోదీ , మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు మధ్య సోమవారం ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. భేటీ అనంతరం

-మిగతా 3లో



## తిరుమలలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

- కల్పవృక్ష వాహన సేవలో దర్శనమిచ్చిన శ్రీవారు
- మాడవీధుల్లో ఆకట్టుకున్న కళాబృందాల ప్రదర్శనలు
- నేటి గరుడోత్సవానికి భారీగా ఏర్పాట్లు చేసిన టిడిడి

తిరుమల,
కలియుగదైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజైన సోమవారం ఉదయం కల్పవృక్ష వాహన సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు తిరుమల మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. కల్పవృక్ష వాహనంపై శ్రీవారి వైభవాన్ని తిలకించి భక్తులు పులకించిపోయారు. రాత్రి స్వామివారికి సర్వభూపాల వాహనసేవ

-మిగతా 3 లో



## కాశ్మీర్, హర్యానాల ఫలితాలపై ఉత్కంఠ

### రెండు రాష్ట్రాల్లో నేడు ఓట్ల లెక్కింపు

న్యూఢిల్లీ,
జమ్మూ కశ్మీర్, హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు పక్రియ మంగళవారం ఉదయం ప్రారంభం కానుంది. అందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం సర్వం సిద్ధం చేసింది. ఈ రెండు రాష్ట్రాల్లో ఓట్ల లెక్కింపు జరిగే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతను సీఈసీ ఏర్పాటు చేసింది. అందుకోసం భారీగా బలగాలను మోహరించింది.

-మిగతా 3 లో

## ₹11,713.49 కోట్లు వరద సాహాయం ఇవ్వండి




- రాష్ట్ర పునర్విభజన సమస్యలు పరిష్కరించండి..
- ఎల్‌డబ్ల్యూఈలో ఆ మూడు జిల్లాలలను తిరిగి చేర్చండి.
- ఐపీఎస్ అధికారుల సంఖ్యను పెంచండి..
- అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి

న్యూఢిల్లీ
ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ బిజీ బిజీగా గడుపుతున్నారు. రాష్ట్ర అభివృద్ధి పనులు, పెండింగ్ నిధులకు సంబంధించిన విషయాలపై డిస్కస్ చేసేందుకు వరుసగా కేంద్ర మంత్రులతో భేటీ అయ్యారు. ఇందులో భాగంగానే కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు త

-మిగతా 3 లో

## పేదల జోలికి వస్తే ఊరుకునేది లేదు




- సచివాలయం కూల్చేస్తారా అంటూ ప్రశ్న
- హైడ్రా కూల్చివేతలపై అసద్ ఆగ్రహం

నిజామాబాద్,
హైడ్రా కూల్చివేతలపై ఎంఐఎం చీఫ్, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ మరోసారి ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. కొన్ని ప్రభుత్వ భవనాలను ఎఫ్‌టీఎల్‌లో కట్టారు.. వాటిని కూల్చేస్తారా అని ప్రశ్నించారు. నెక్లెస్ రోడ్డు కూడా ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉంది తొలగిస్తారా అన్నారు. జీహెచ్‌ఎంసీ ఆఫీస్, సెక్రటేరియట్, ప్రముఖుల ఘాట్‌లు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయి. వాటిని కూడా కూల్చేస్తారా అంటూ ÷ర్ అయ్యారు. ఎవ్వరు అడ్డొచ్చిన మూసీ సుందరీకరణ ఆగదంటూ సీఎం రేవంత్

-మిగతా 3లో

## 144 మంది అభ్యర్థులు డబ్బులు చెల్లింపు

- నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై సిబిఐ వెల్లడి
- పంకజ్ కుమార్ చేతుల మిదుగా లీకైనట్లు గుర్తింపు



న్యూఢిల్లీ,
నీట్ యూజీ 2024 పేపర్ లీక్ కేసు దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ కేసును దర్యాప్తులో భాగంగా సీబీఐ కీలక విషయాలు గుర్తించింది. ఈ వ్యవహారంలో మొత్తంగా 144 మంది అభ్యర్థులు డబ్బులు చెల్లించినట్లు తేల్చింది. ఈ కేసుకు సంబంధించి కేంద్ర దర్యాప్తు సంస్థ గతవారం మూడో ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. పరీక్ష జరగడానికి కొద్ది గంటల ముందే ఝూర్ఖండ్‌లోని హజారీబాగ్‌లోని ఒయాసిస్ స్కూల్

-మిగతా 3 లో

## కాంగ్రెస్ అంటే అబద్దాల పుట్ట

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్

కాంగ్రెస్ అంటే అబద్దాల పుట్ట అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. అంకెల గారడీతో ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్‌కు అలవాటైందన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'రైతుల రుణాలు సగం మాత్రమే మాఫీ అయ్యాయి. రాష్ట్ర రైతులను కాంగ్రెస్ నిట్టనిలువునా ముంచింది. రూ.31వేల కోట్లు మాఫీ చేశామని గతంలో సీఎం చెప్పారు. ప్రధానికి రాసిన లేఖలో రూ.17 వేల కోట్లే మాఫీ చేసినట్లు ప్రస్తావించారు' అని కిషన్‌రెడ్డి విమర్శించారు.

## బొగ్గు గనిలో పేలుడు..ఏడుగురు మృతి

-పశ్చిమబెంగాల్ బీర్‌భూమ్‌లో ప్రమాదం



బీర్‌భూమ్:

పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ఘోర ప్రమాదం సంభవించింది. బీర్‌భూమ్ జిల్లాలోని ఓ బొగ్గు గని లో సోమవారం భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు తెలిపిన సమాచారం ప్రకారం.. బీర్‌భూమ్‌లోని లోక్‌పూర్ ప్రాంతంలో ఉన్న గంగారామ్‌చక్ మైనింగ్ ప్రయివేట్ గనిలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ పేలుడు ధాటికి ఏడుగురు ప్రాణాలు కోల్పోగా.. పలువురు గాయపడ్డారు. సమీపంలో పార్క్ చేసిన వాహనాలు సైతం ధ్వంసమయ్యాయి. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీపంలోని ఆస్పత్రికి తరలించారు.

## తిరుమలకు భారీగా భక్తుల రాక

దర్శనానికి 24 గంటల సమయం



**తిరుమల** తిరుమలలో జరుగుతున్న సాలకట్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న భక్తులతో తిరుమల గిరులు కిటకిటలాడుతున్నాయి. గోవిందానామస్మరణతో వీధులు మారుమ్రోగుతున్నాయి. కలియుగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు భక్తులతో కంపార్టుమెంట్లు అన్నీ నిండిపోయి కృష్ణాతేజ గెస్ట్‌హౌజ్ వరకు క్యూలైన్లో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 24 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు తెలిపారు. నిన్న స్వామివారిని 86,859 మంది దర్శించుకోగా 37,173 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న వివిధ కానుకల ద్వారా హుండీకి రూ. 3.63 కోట్ల ఆదాయం వచ్చిందని వెల్లడించారు.

## బాలికపై అత్యాచార యత్నం

దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగింత

విజయవాడ,

విజయవాడలో ఓ కామాంధుడు 13ఏళ్ల బాలికపై అత్యాచారయత్నం చేశాడు. సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి స్థానికంగా ఉంటున్న ఓ బాలికపై కన్నేశాడు. చిన్నారి ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి లైంగిక దాడికి యత్నించాడు. మద్యం పూటుగా తాగి బాలికపై అఘాయిత్యానికి ఒడికట్టాడు. అయితే చిన్నారి కేకలు విన్న స్థానికులు కామాంధుడిని పట్టుకున్నారు. అనంతరం దసరా బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులకు సమాచారం అందించారు. దీంతో వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సుబ్రహ్మణ్యంను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# హైదరాబాద్ సీఎస్ఎంపీని అమృత్ 2.0లో చేర్చండి..

మెట్రో రైలు రెండో దశకు మద్దతు ఇవ్వండి...

కేంద్ర మంత్రి ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి

న్యూఢిల్లీ,

హైదరాబాద్ సమగ్ర సీవరేజీ మాస్టర్ ఎలాన్ ను(సీఎస్ఎంపీ) అమృత్ 2.0లో చేర్చాలని లేదా ప్రత్యేక ప్రాజెక్టుగా చేపట్టాలని కేంద్ర పట్టణాభివృద్ధి, గృహనిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రి ఖట్టర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం కలిశారు. చారిత్రక హైదరాబాద్ నగరంలో పురాతన మురుగుశుద్ధి వ్యవస్థనే ఉందని, అది ప్రస్తుత అవసరాలకు తగినట్లుగా లేదని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. హైదరాబాద్ సమీప పురపాలక సంఘాల్లోనూ సరైన మురుగు నీటి పారుదల వ్యవస్థ లేదని కేంద్ర మంత్రి దృష్టికి ఆయన తీసుకెళ్లారు. హైదరాబాద్‌లో ప్రజల జీవన ప్రమాణాలు ప్రపంచ స్థాయి నగరంలో మాదిరి ఉండాలంటే నగరంతో పాటు సమీప మున్సిపాలిటీల్లో 100 శాతం ద్రవ వ్యర్థాల శుద్ధి చేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి ఖట్టర్‌కు వివరించారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌తో పాటు సమీప 27 పురపాలక సంఘాలతో కలుపుకొని కలిపి 7,444 కి.మీ.మేర రూ.17,212.69 కోట్లతో సీఎస్ఎంపీకి డీపీఆర్ రూపొందించినట్లు ఖట్టర్‌కు సీఎం తెలిపారు. ఆ డీపీఆర్‌ను కేంద్ర మంత్రి ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందజేశారు. సీఎస్ఎంపీని అమృత్ 2.0లో చేర్చి ఆర్థిక సహాయం చేయడం లేదా



ప్రత్యేక ప్రాజెక్టుగా గుర్తించి నిధులివ్వాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. హైదరాబాద్ నగరంలో 55 కి.మీ. మేర మూసీ నది ప్రవహిస్తోందని, ఇరువైపులా కలిపి 110 కి.మీ.మేర నగరంలోని మురుగు అంతా మూసీలోనే చేరుతోందని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇలా మురుగు మూసీలో చేరకుండా ఉండేందుకు ట్రంక్ సీవర్స్ మెయిన్స్, లార్జ్ సైజ్ బాక్స్ డ్రెయిన్స్, కొత్త సీవరేజీ ట్రీట్‌మెంట్ ఎ÷-లాంట్ల నిర్మాణానికి రూ.4 వేల కోట్లతో డీపీఆర్ రూపొందించినట్లు కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి తెలిపారు. ఆ డీపీఆర్‌ను కేంద్ర మంత్రి ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి సమర్పించారు. ఆ డీపీఆర్‌ను ఆమోదించడంతో పాటు పనుల అనుమతికి చొరవ చూపాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించి నాగోల్-శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (36.8 కి.మీ.), రాయదుర్గం-కోకాపేట నియోపొలిస్ (11.6 కి.మీ.), ఎంజీబీఎస్-చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ.), మియాపూర్-పటాన్‌చెరు (13.4 కి.మీ.), ఎల్‌బీ నగర్-హయత్ నగర్ (7.1 కి.మీ.) మొత్తం 76.4 కి.మీ. మేర డీపీఆర్‌లు పూర్తయినట్లు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఈ కారిడార్ల నిర్మాణానికి రూ.24,269 వ్యయం అవుతుందని అంచనా వేశామని, దీనిని కేంద్రం, తెలంగాణ ప్రభుత్వం 50:50 రేషియోలో జాయింట్ వెంచర్‌గా చేపట్టాలని భావిస్తున్నట్లు సీఎం తెలిపారు. త్వరలోనే ఇందుకు సంబంధించిన డీపీఆర్‌ను సమర్పిస్తామని.. అది త్వరగా కార్యరూపం దాల్చేందుకు సహకరించాలని కేంద్ర మంత్రి ఖట్టర్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యమంత్రి వెంట నల్గొండ, భువనగిరి, పెద్దపల్లి ఎంపీలు రఘువీర్ రెడ్డి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, జి.వంశీకృష్ణ, ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్, హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ ఉన్నారు.


# కులగణన కొత్త రాజకీయ ట్రెండ్

-ఆర్థిక స్థితిని వదిలి కులాల కుంపట్లు

- ఇదే బాటలో ప్రశాంత్ కిశోర్ అడుగులు

పాట్నా,

అన్ని పార్టీలు కులగణనే ఆధారం చేసుకుని రాజకీయాలు నెరపుతున్నాయి. దేశంలో కులాల కుంపట్లు రగిల్చి రాజకీయం చేయాలన్నదే అన్ని పార్టీల ఆలోచన. ఈ విషయంలో బిజెపి మాత్రమే దీనిని వ్యతిరేకిస్తున్నారు. కులాల చిచ్చుతో దేశంలో ఐక్యత దెబ్బతింటుందని బిజెపి హెచ్చరి స్తున్నది. అయినా ఇప్పుడు కులాల ఆధారంగా వారి జీవనస్థితిగతులను, ఆర్థిక స్థితిగుతులను లెక్క వేయలేం. నిజానికి ఆర్థిక స్థితిగతులు ఆధారంగాగణన జరగాలి. పేదలు, అత్యంత పేదలను గుర్తించాలి. అలా గుర్తించి వారిని పైకి తీసుకుని వచ్చేలా ప్రణాళికలు చేయాలి. కానీ ఏ రాజకీయ పార్టీ ఇందుకు సిద్దంగా లేదు. ఇలా చేస్తే ఓట్లు రావని వారి గట్టి నమ్మకం. అందుకే కాంగ్రెస్ కులగణనపై ఆధారపడి రాజకీయాలు చేస్తోంది. నితీశ్ కుమార్ కూడా ఇదే మూసధోరణిలో పోతున్నారు. కులగణను చేపట్టాలని ఆయన ఇంతకు ముందే నిర్ణయించారు. కొత్తగా జన్ సురాజ్ పార్టీ ప్రకటించిన ప్రశాంత్ కిశోర్ కూడా దీనినే నమ్ముకున్నారు. పార్టీ వ్యవస్థాగత నిర్మాణంలోనూ, రేపు ప్రభుత్వంలోనూ ఆయా కులాల జనాభా దామాషా ప్రాతిపదికన పదవుల పంపకాలు ఉంటాయని, ఇటీవలి కులగణనను అందుకు ఆధారంగా చేసుకుంటామని ఆయన ప్రకటించాడు. ప్రజాకర్షణవ్యాఖ్యలు, మిగతాపక్షాలపై విమర్శలను అటుంచితే, పార్టీ నిర్మాణం, ఎమ్మెల్యేలు, ఎంపీలు తదితర ప్రజాప్రతినిధుల ఎంపిక ప్రక్రియల విషయంలో 'జన్



సురాజ్' అనుసరించ బోయే విధానం భిన్నంగా ఉంటుందని ప్రకటించారు. అమెరికా తరహాలో ఆర్నెల్లముందే అభ్యర్థులను ఎంపిక చేయడం, నెగ్గినవారు నచ్చకపోతే వెనక్కురమ్మనడం వంటి ఆసక్తికరమైన ప్రతిపాదనలున్నాయి. కమ్యూనిస్టులనుంచి ఆరెస్సెస్ కార్యకర్తలవరకూ అందరూ తనవారేనంటూ, గాంధీ, అంబేడ్కర్ ప్రవచించిన మానవత్వమే తన పార్టీ ఐడియాలజీ అనీ ఆయన చెప్పుకున్నాడు. తాను పదవులకు దూరంగా ఉండటం, పార్టీ అత్యున్నతస్థానాలకు దళితులు, ఓబీసీలు, మైనారిటీలు ఇత్యాది వర్గాలు నాయకత్వం వహించడం, వంటి నిర్ణయాలు ప్రకటించారు. ఇలాంటి విధానాలన్నీ అట్టడుగుస్థాయిలో జరగడం వంటివి మాటలకు మాత్రమే పరిమితమా, రేపు ఆచరణలో కనిపిస్తాయా అన్నది వేరే విషయం. ఎందుకంటే దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని ఉద్యమ సమయంలో ప్రకటించి, ప్రజలను మోసం చేసిన కెసిఆర్‌ను చూశాం. అలా దళితులు, అణగారిన వర్గాలను ఆకట్టుకునే క్రమంలో తాయిలాలు ఇస్తున్నారు. ఇప్పుడు కులగణన కూడా ఇలాంటిదే. దీనిని చేపట్టి ఏం చేస్తారన్నది చెప్పడం లేదు. మహాత్ముడు తొలి సత్యాగ్రహాన్ని ఆరంభించిన చంపారణ్‌నుంచి ప్రశాంత్ కిశోర్ రెండేళ్ళక్రితం తన పాదయాత్ర మొదలుపెట్టి, మూడువేల కిలోమీటర్ల ప్రయాణంలో ప్రజలతో మమేకం కావడమే కాక, పార్టీకి పునాదులు కూడా వేసుకున్నాడు. ప్రధానంగా వ్యవసాయ, భూసంస్కరణలకు కూడా హామీ ఇచ్చారు. ఇదంతా ఓట్ల రాజకీయమన్నది వేరుగా చెప్పిల్సిన పనిలేదు. రాష్ట్రం నుంచి బ్యాంకులకు సమకూరుతున్నదానిలో నాలుగోవంతు మాత్రమే తిరిగి రుణంగా అందుతున్న తీరును మార్చి, రెట్టింపు వ్యాపార, వ్యవసాయ రుణాలు తేగలనని కొన్ని లెక్కలు చూపారు. ఇది సహజంగానే కొందరికి బాగా నచ్చడంతో కరెక్ట్ అని అంటున్నారు. ఇప్పటికైతే ఆయన చుట్టూచేరిన వారు కూడా దీనిని నమ్ముతున్నారు. దశాబ్దాలుగా వెనుకబడిన బిహార్‌ను ఒకటిరెండు దశాబ్దాల్లో ఉద్ధరించడానికి జన్‌సురాజ్ పార్టీకి నిర్దిష్టమైన ఆచరణమార్గాలు ఉన్నాయని నమ్మ బలుకుతున్నారు. అయితే ఏ రాష్ట్రంలో అయినా ఉన్న పార్టీల మీద కొంత అసంతృప్తి, వ్యతిరేకత ఉంటుంది. అలా బీహార్‌లోనూ పరిస్థితులు ఉన్నాయి. అయితే పికె అధికారంలోకి రావడం అంత సులువు అని చెప్పడానికి లేదు.

# ప్రజాపాలనలో విద్యకు అత్యధిక ప్రాధాన్యం

ప్రతి స్కూల్‌కు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం

శానిటేషన్‌కు ప్రత్యేక నిధులు కేటాయింపు

బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం

హైదరాబాద్,

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా పాలనలో విద్యకు ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తుందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఇప్పటికే పాఠశాలలో 1100 కోట్లతో 25 వేల స్కూల్‌లకు మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. గత 10 సంవత్సరాలుగా బదిలీలు, ప్రమోషన్లు లేక ఇబ్బందులు పడుతున్న ఉపాధ్యాయ లోకానికి 19 వేల ప్రమోషన్లు ,35 వేల బదిలీలు చేపట్టామని తెలిపారు. ప్రతి స్కూల్‌కు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని.. డ్రింకింగ్ వాటర్ సదుపాయాలు



కల్పిస్తున్నామన్నారు. శానిటేషన్‌కు ప్రత్యేక నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. నగరంలోని బంజారాహిల్స్ కొమురంభీమ్ భవన్‌లో తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ విస్తృత స్థాయి అధికారుల సమీక్షా సమావేశం సోమవారం ఉదయం ప్రారంభమైంది. ఈ సమావేశానికి మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గురుకులాల పరిస్థితి పై ఆరా తీశారు. క్షేత్ర స్థాయిలో హాస్టల్స్, గురుకులాలు ఎదుర్కొంటున్న సమస్యలపై మంత్రి అడిగి తెలుసుకున్నారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ.. కింది స్థాయి నుంచి పై వరకు ఉన్న అధికారులు బీసీ సంక్షేమ శాఖ గౌరవాన్ని కాపాడాలన్నారు. గత దశాబ్ద కాలంగా నిరుత్సాహంలో ఉన్న మోడల్ స్కూల్ టీచర్లకు కూడా బదిలీలు చేపట్టామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ స్కూల్‌లో 9 వేల నియామకాలు చేపట్టామని.. కొత్తగా నియామకాలు అయిన వారిని కూడా ఎలాంటి పైరో లేకుండా బదిలీలకు అవకాశం ఇవ్వడం లేదని వెల్లడించారు. నిన్ననే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ భవనాల నమూనా విడుదల చేశారన్నారు.

# మాల్దీవులకు ఎల్లవేళలా భారత్ అండ

(మొదటి తరువాయి)

ఇద్దరు నేతలు సంయుక్త ప్రకటన చేశారు. ఈసందర్భంగా మాల్దీవులతో భారత్‌కున్న చిరకాల స్నేహం గురించి మోదీ గుర్తు చేశారు. ద్వీప దేశానికి కష్టమొస్తే.. ఆదుకునే విషయంలో ముందుండే తొలి దేశం భారత్ అని పేర్కొన్నారు. దానిని నిర్ధరించేలా కొవిడ్ వ్యాక్సిన్ల సరఫరా, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు సహాయం చేయడం గురించి ప్రస్తావించారు. మాల్దీవుల్లో రూపే కార్డుతో పేమెంట్ సేవలు ప్రారంభించి, తొలి లావాదేవీని మోదీ, ముయిజ్జు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. ముందుగా ముయిజ్జు, మాల్దీవుల ప్రతినిధి బృందానికి నా ఆహ్వానం. మన బంధం శతాబ్దాల నాటిది. భారత్.. మాల్దీవులకు అతి దగ్గరి పొరుగు దేశం, సన్నిహిత మిత్ర దేశం. మా నైబర్‌హుడ్ పాలసీ, సాగర్ విజన్‌లో మాల్దీవులది కీలక స్థానం. ఈ దేశం కోసం స్పందించే దేశాల్లో భారత్ ఎల్లప్పుడూ ముందుంటుంది. ఒక పొరుగు దేశంగా ఎల్లప్పుడూ మా బాధ్యతలు పూర్తిగా నిర్వహించాం. మన సహకారానికి వ్యూహాత్మక దిశానిర్దేశర చేసేలా అడుగులు వేస్తున్నాం. మాల్దీవుల ప్రజల ప్రాధాన్యాలకు మేం ఎంతో విలువిస్తాం. ఈ క్రమంలోనే ట్రెజరీ బిల్లుల విషయంలో ఉపశమనం కల్పించాం. మీ అవసరాలకు అనుగుణంగా.. 400 మిలియన్ల డాలర్ల, 3 వేల కోట్ల రూపాయల కరెన్సీ స్వాప్ అగ్రిమెంట్‌పై సంతకం చేశాం అని మోదీ వెల్లడించారు. అలాగే ఒక ఎయిర్ పోర్టు ప్రారంభించామని, 700 హౌసింగ్ యూనిట్స్‌ను నిర్మించి ఇచ్చామని చెప్పారు. పోర్టు నిర్మాణానికి మద్దతు ఇవ్వాలనే ప్రణాళికలు ఉన్నాయని చెప్పారు. అడ్డు, బెంగళూరులో దౌత్య కార్యాలయాల ఏర్పాటుపై ఈ ఇద్దరు నేతలు చర్చించారు. ఈసందర్భంగా ముయిజ్జు మాట్లాడుతూ.. తమ దేశంలో పెట్టబడులు పెంచేందుకు భారత్‌తో స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం కోసం ఎదురుచూస్తున్నామని తెలిపారు. తమ టూరిజం మార్కెట్‌కు భారత్ అతిపెద్ద సోర్స్ వెల్లడించిన ఆయన.. భవిష్యత్తులో టూరిస్టుల సంఖ్య పెరుగుతుందనే ఆశాభావం వ్యక్తంచేశారు. వీరిద్దరూ ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో భేటీ అయ్యారు.

# తిరుమలలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

(మొదటి తరువాయి)

జరగనుంది. మరోవైపు బ్రహ్మోత్సవాల్లో భాగంగా తిరుమలకు భక్తులు పోటెత్తుతున్నారు. దీంతో గోవిందనామ స్మరణతో సప్తగిరులు మార్మోగుతున్నాయి. భక్తులు వాహన సేవలను తిలకించి భక్తిపారవశ్యంలో మునిగి తేలుతున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తిరువీధులు భక్తులతో నిండిపోయి. గోవింత నామస్మరణలతో మారుమోగుతున్నాయి. తిరుమల శ్రీనివాసుని నవరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మరోవైపు శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో వివిధ కళాకారుల సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ప్రధానంగా.. శ్రీవారికి ఘనంగా నిర్వహించే గరుడ వాహనసేన మంగళవారం సాయంత్రం 6.30 నుంచి రాత్రి 11గంటల వరకు జరగనుంది. ఈ గరుడ వాహన సేవ కోసం టీటీడీ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. గరుడసేవను తిలకించేందుకు లక్షలాదిగా తరలివచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తిరుపతి జిల్లా పోలీసులు, టీటీడీ భద్రతాధికారులతో కలిసి భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. దానిలో భాగంగా.. నేటి అర్ధరాత్రి నుంచి కనుమ రహదారుల్లో ద్విచక్రవాహనాలను నిషేధించటంతో పాటు, కొండ కింద అలిపిరి దగ్గర వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో కీలక ఘట్టమైన గరుడ సేవకు పెద్ద సంఖ్యలో వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశామని టీటీడీ ఈవో శ్యామలరావు అన్నారు. మాడవీధుల గ్యాలరీ రెండు లక్షల మంది భక్తులు వాహనసేవను తిలకించేందుకు వీలు ఉందని చెప్పారు. క్యూలైన్ల నుంచి మాడవీధుల కూడలికి పెద్దసంఖ్యలో భక్తులు చేరుకునేలా చర్యలు తీసుకున్నామన్నారు.

# రూ.11,713.49 కోట్లు వరద సాహాయం ఇవ్వండి

(మొదటి తరువాయి)

అంశాలపై ఇరువురు చర్చించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతోన్న మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్‌కు నిధులు కేటాయించాలని కేంద్రమంత్రికి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మూసీ ప్రక్షాళన, మూసీ సుందరీకరణకు సంబంధించిన వివరాలను ఖట్టర్‌కు వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తికి కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. ఖట్టర్‌తో భేటీకు ముందు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. సెప్టెంబర్‌లో కురిసిన భారీ వర్షాలకు అతలాకుతలమైన తెలంగాణకు వరద సహాయం పెంచి త్వరగా అందించాలని రేవంత్ అమిత్ షాను కోరారు. దీంతో పాటు సుధీర్ఘ కాలంగా పెండింగ్?లో ఉన్న రాష్ట్ర విభజన అంశాలను పరిష్కారించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో భారీ వర్షాలతో దెబ్బతిన్న మౌలిక వసతుల పునరుద్ధరణ, మరమ్మతు పనులకు రూ.11,713.49 కోట్లు సత్వరమే విడుదల చేయాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్రమంత్రితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం భేటీ అయ్యారు. తెలంగాణలో ఆగస్టు 31 నుంచి నుంచి సెప్టెంబరు 8వ తేదీ వరకు కురిసిన భారీ వర్షాలు రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపాయని సీఎం తెలిపారు. 37 మంది ప్రాణాలు కోల్పోయారని, లక్షకుపైగా పశువులు, ఇతర మూగ జీవాలు మృతిచెందాయని, 4.15 లక్షల ఎకరాల్లో పంటతో పాటు రోడ్లు, కల్వర్టులు, కాజ్‌వేలు, చెరువులు, కుంటలు, కాలువలు దెబ్బతిన్నాయని కేంద్ర మంత్రి షా దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. మౌలిక వసతుల పునరుద్ధరణ, మరమ్మతు పనులను తాము వెంటనే చేపట్టామని వివరించారు. ఆయా పనులకు రూ.5,438 కోట్లు విడుదల చేయాలని సెప్టెంబరు రెండో తేదీన తాను లేఖ రాసిన విషయాన్ని కేంద్ర మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. రాష్ట్రంలో పంట, ఇతర నష్టాలపై కేంద్ర బృందం పర్యటించి మౌలిక వసతుల పునరుద్ధరణ, మరమ్మతులకు రూ.11,713 కోట్ల మేర నష్టం వాటిల్లిందని సెప్టెంబరు 30వ తేదీన నివేదిక సమర్పించిందని సీఎం తెలిపారు. ఆ నిధులు పునరుద్ధరణ, మరమ్మతుల పనులకు ఎంతమాత్రం సరిపోవని ముఖ్యమంత్రి తెలిపారు. వాటిని ఇప్పటి వరకు విడుదల చేయనందున వెంటనే ఆ నిధులు విడుదల చేయాలని కోరారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి ఎస్‌డీఆర్‌ఎఫ్ మొదటి, రెండో విడతల కింద తెలంగాణకు రూ.416.80 కోట్లను కేంద్రం విడుదల చేసిందని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి తెలియజేశారు. పునరుద్ధరణ, మరమ్మతు పనులకు విడుదల చేసే నిధులను గతంలో ఎస్‌డీఆర్‌ఎఫ్ పనులకు సంబంధించిన నిధులు ఉపయోగానికి ముడిపెట్టవద్దని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఎస్‌డీఆర్‌ఎఫ్‌కు సంబంధించిన నిధులను ఈ ఆర్థిక సంవత్సరంలోనే వ్యయం చేస్తామని కేంద్ర మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. వామపక్ష తీవ్రవాద ప్రభావిత (ఎల్‌డబ్ల్యూఈ) జిల్లాల నుంచి తొలగించిన ఆదిలాబాద్, మంచిర్యాల, కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలను ఎల్‌డబ్ల్యూఈలో తిరిగి చేర్చాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఎల్ డబ్ల్యూఈ ప్రభావిత రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌లతో తెలంగాణకు సరిహద్దు ఉండటంతో రాష్ట్ర భద్రతపైన మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. అంతర్గత భద్రతను దృష్టిలో ఉంచుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కొండవాయి, ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆలుబాక గ్రామాల్లో సీఆర్పీఎఫ్ జేటీఎఫ్ క్యాంపులు ఏర్పాటు చేయాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎస్పీవోలకు చెల్లించాల్సిన నిధుల్లో కేంద్రం వాటా 60 శాతం నాలుగేళ్ల నుంచి పెండింగ్ లో ఉందని, ఆ మొత్తం రూ.18.31 కోట్లు విడుదల చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. 1,065 మందిని ఎస్పీవోల్లో చేర్చుకోవడానికి నిబంధనలు సడలించాలని కోరారు. తెలంగాణ సరిహద్దుల్లోని ములుగు జిల్లా పేరూరు, ములుగు, కన్నాయిగూడెం, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలిమెల, మహ ముత్తారం, కాటారం వంటి పోలీస్ స్టేషన్లను బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ పోలీస్ శాఖ కొత్తగా నియమితులైన పోలీసు సిబ్బందికి గ్రేహౌండ్స్ ద్వారా తీవ్రవాద వ్యతిరేక వ్యూహాల్లో శిక్షణ ఇప్పిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. 2024-25 సంవత్సరంలో ఈ రకమైన శిక్షణకు అదనపు బడ్జెట్ రూ.25.59 కోట్లు అవసరమని, ఆ మొత్తాన్ని విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు.

# తీవ్రవాదం అంతానికి కలిసి పనిచేద్దాం

(మొదటి తరువాయి)

ప్రభావిత రాష్ట్రాలపై కేంద్రం దృష్టిపెట్టినట్లు తెలిపారు. అమిత్ షా అధ్యక్షతన మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల సీఎంల సదస్సు ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ప్రారంభమైంది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మావోయిస్టు తీవ్రవాదం అంతం కోసం అన్ని రాష్ట్రాలు సహకరించాలని పిలుపునిచ్చారు. దేశంలో మావోయిస్టు తీవ్రవాదం తుదిదశకు చేరింది. మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం దృష్టిపెట్టింది. ఇప్పటివరకు 13 వేల మందికి పైగా మావోయిస్టులు ఆయుధాలు వదిలేశారు. 2024లో 202 మంది మావోయిస్టులు మృతిచెందగా.. 723 మంది లొంగిపోయారు. భవిష్యత్తులో మరింత స్ఫూర్తితో ఒకే లక్ష్యంతో ముందుకెళ్లాలి. ఛత్తీస్‌గఢ్ విజయం అందరికీ ప్రేరణగా నిలుస్తోంది. అక్కడ కొందరు మావోయిస్టులు లొంగిపోయారని అమిత్ షా పేర్కొన్నారు. మావోయిస్టు రహితంగా మార్చేందుకు అన్ని రాష్ట్రాలు సహకరించాలని షా పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఛత్తీస్‌గఢ్ సీఎం, డీజీపీని ఆయన అభినందించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల ప్రయోజనాలు ప్రజలకు చేరవేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. పదేళ్లలో మోదీ సర్కార్ చేసిన అభివృద్ధి గురించి వివరించారు. 'పదేళ్లలో 11,500 కిలోమీటర్ల మేర రోడ్ నెట్‌వర్క్‌తో పాటు 15,300 సెల్‌ఫోన్ టవర్లను ఏర్పాటుచేశాం. 165 ఏకలవ్య ఆదర్శ పాఠశాలలు ఏర్పాటుచేశాం. గతంలో హింసాత్మక ఘటనలు 16,400కు పైగా జరిగాయి. ప్రస్తుతం ఇలాంటి ఘటనలు 7,700లకు తగ్గాయని వెల్లడించారు. పౌరులు, భద్రతా బలగాల మరణాలు 70 శాతం తగ్గాయి. హింస ప్రభావిత జిల్లాలు 96 నుంచి 42కు తగ్గాయి. హింసాత్మక ఘటనలు నమోదయ్యే పోలీసుస్టేషన్ల సంఖ్య 465 నుంచి 171కి తగ్గింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతోనే ఇది సాధ్యమైందని అమిత్ షా పేర్కొన్నారు. హింస మార్గంలో ఏం సాధించలేమని.. జన జీవన స్రవంతిలో కలవాలని మావోయిస్టులకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. హింస మార్గాన్ని వీడే మావోయిస్టుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. వాటిని వినియోగించుకుని ప్రజల్లోకి రావాలని మావోయిస్టుల కు ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అమిత్ షా సూచించారు. ఈ సమావేశంలో 2023, మార్చి 31వ తేదీ నాటికి దేశంలో నక్సలిజం అంతం, అర్బన్ నక్సల్స్ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. మావోయిస్టు కార్యకలాపాలను కట్టడి చేయడంతో పాటు పోలీస్ సామర్ధ్యాన్ని పెంపొందించడంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర చాలా బాగా పనిచేశాయని ఆయన పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం వికసిత భారత్ లక్ష్యంగా పని చేస్తుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే వికసిత భారత్ సాధించాలంటే గిరిజనులు, ఆదివాసీలు సైతం అందులో భాగస్వామ్యం కావాలన్నారు.

## కాశ్మీర్, హర్యానాల ఫలితాలపై ఉత్కంఠ

(మొదటి తరువాయి)

మంగళవారం ఉదయం 8.00 గంటలకు ఓట్ల లెక్కింపు పక్రియ ప్రారంభమవుతుందని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. భద్రత చర్యల్లో భాగంగా స్థానిక పోలీసులతోపాటు భద్రతా దళాలను మోహరించినట్లు తెలిపింది. అలాగే ఓట్ల లెక్కింపు జరిగే ప్రదేశాల్లో సీసీ కెమెరాలను సైతం ఏర్పాటు చేసినట్లు వివరించింది. తొలుత 7.30 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కిస్తామని స్పష్టం చేసింది. అనంతరం ఈవీఎంలో నమోదైన ఓట్ల పక్రియ ప్రారంభమవుతుందని సీఈసీ పేర్కొంది. జమ్మూ కశ్మీర్‌లో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలున్నాయి. ఈ అసెంబ్లీ ఎన్నికలు మూడు విడతలుగా.. సెప్టెంబర్ 18, సెప్టెంబర్ 25, అక్టోబర్ 1వ తేదీన జరిగాయి. ఈ ఎన్నికల్లో దాదాపు 60 శాతంపైగా ఓటింగ్ నమోదయింది. దాదాపు దశాబ్దం తర్వాత జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. అదీకూడా ఆర్టికల్ 370 రద్దు అనంతరం జరుగుతున్న తొలి అసెంబ్లీ ఎన్నికలు ఇవి. నేపథ్యంలో జమ్మూ కశ్మీర్ ఓటర్ ఏ పార్టీకి పట్టం కడతాడనే అంశంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇక ఎగ్జిట్ పోల్స్‌లో మాత్రం నేషనల్ కాన్ఫరెన్స్‌తో పొత్తు పెట్టుకున్న కాంగ్రెస్ పార్టీకి విజయావకాశాలున్నాయని స్పష్టం చేశాయి.

## మూసీ ప్రాజెక్టు మూటల లెక్కలు

(మొదటి తరువాయి)

ఏం ప్రయోజనం ఒనగురిందో చెప్పాలని కెటిఆర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కేవలం పది నెలల కాలంలో 23 సార్లు ఢిల్లీకి వెళ్లిన ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకు ఎంత మేర లబ్ది చేకూర్చారో చెప్పాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పది నెలలో కాలంలోనే ఢిల్లీకి 23 సార్లు చక్కర్లు కొట్టారని, ఇందులో ప్రజల ప్రయోజనం ఏముందో, ఇప్పటివరకు ముఖ్యమంత్రి పర్యటనల కారణంగా రాష్ట్రానికి వచ్చిన నిధులెన్నో లెక్కలు ప్రకటించాలని అన్నారు. కనీసం ÷÷-లట్ ఛార్జీల ఖర్చుంతా నిధులైనా ఈ రాష్ట్రానికి తీసుకువచ్చారా..? అని ఎద్దేవా చేశారు. అత్యధిక సార్లు ఢిల్లీ పర్యటన చేసిన ముఖ్యమంత్రిగా రికార్డు సృష్టించే ప్రయత్నం రేవంత్ రెడ్డి చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఢిల్లీ పర్యటనలు ప్రజల కోసమా లేదంటే కాంగ్రెస్ అధిష్టానాన్ని మెప్పించడానికా..? ఎందుకు ఢిల్లీ వెళ్తున్నారో చెప్పాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. మూసీలో కొల్లగొట్టే వేల కోట్ల రూపాయల లెక్క చెప్పేందుకే ఆయన ఢిల్లీ వెళ్లారన్నారు. పేదల గూడు కూల్చేందుకు రాహుల్ గాంధీతో, అధిష్టానంతో చర్చలు జరుపుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర పాలన గాలికి వదిలి గాలిమోటర్ ఎక్కుతున్న రేవంత్ తీరుపైన కెటిఅర్ మండిపడ్డారు. ప్రజల అవసరాలను పక్కన పెట్టి చీటికిమాటికి ముఖ్యమంత్రి ఢిల్లీకి వెళ్తుండటం చూస్తుంటే ప్రజలకు మంచి చేయటం కన్నా ఢిల్లీ బాసులకు జై కొడితే తన సీటుకు ఎలాంటి ఢోకా ఉండదని ముఖ్యమంత్రి భావిస్తున్నట్లున్నారని కెటిఆర్ విమర్శించారు.

## 144 మంది అభ్యర్థులు డబ్బులు చెల్లింపు

(మొదటి తరువాయి)

నుంచి పంకజ్ కుమార్ అనే వ్యక్తి చేతుల మీదుగా నీట్ ప్రశ్నాపత్రం లీకైనట్లు సీబీఐ గుర్తించింది. ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ సహకారంతోనే పేపర్ బయటకు వచ్చినట్లు ఛార్జిషీట్‌లో పేర్కొంది. నీట్ పరీక్ష జరిగిన రోజు (మే 5న) ఉదయం 8 గంటలకు ప్రశ్నాపత్రాలు పాఠశాలకు చేరుకున్నాయి. ఆ సమయంలో పరీక్షా కేంద్రానికి కోఆర్డినేటర్‌గా ఉన్న హసనుల్ హక్.. ఐఐటీ జెంషడ్‌పుర్‌కు చెందిన ఓ సివిల్ ఇంజినీర్‌ను ప్రశ్నాపత్రం బాక్సు ఉన్న గదిలోకి పంపించాడు. ప్రత్యేకమైన టూల్‌కిట్ సాయంతో ఆ పె÷-టటెను తెరిచాడు. ప్రశ్నాపత్రం మొత్తాన్ని ఫొటో తీసుకున్నాడు. అనంతరం దాన్ని యథావిధిగా పె÷-టటెలో పెట్టి మునుపటి మాదిరిగా సీల్ చేశాడు.బయటకు వచ్చిన తర్వాత ఆ క్వశ్చన్ పేపర్‌ను ఓ గెస్ట్‌హౌస్‌లో ఉన్న మరో వ్యక్తికి పంపించాడు. అక్కడున్న తొమ్మిది మంది వైద్య విద్యార్థులు ప్రశ్నాపత్రానికి సమాధానాలు పూర్తిచేశారు. వాటిని వివిధ ప్రాంతాల్లో ఉన్న గ్యాంగ్ సభ్యులకు పంపించారు. అనంతరం డబ్బులు చెల్లించిన అభ్యర్థులకు వాటిని చేరవేసినట్లు సీబీఐ దర్యాప్తులో వెల్లడైంది. ఈ పేపర్ లీకేజీ వ్యవహారం గురించి 298 మంది సాక్షులు, 290 డాక్యుమెంట్లు, 45 మార్గాల్లో లభించిన సమాచారం ఆధారంగా 5500 పేజీల ఛార్జ్‌షీట్‌ను సీబీఐ రూపొందించింది.

## పేదల జోలికి వస్తే ఊరుకునేది లేదు

(మొదటి తరువాయి)

రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం సర్వత్రా చర్చనీయాంశం అయింది. నిజామాబాద్ నగరంలోని ఖిల్లారోడ్‌లో నిర్వహించిన సభలో అసదుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కబ్జాల తొలగింపులో పేదలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. కాంగ్రెస్ హామీల్లో పేదల సంక్షేమం ఉందని మర్చిపోవద్దని చెప్పారు. సెక్రటేరియట్‌తో పాటు బాపు ఘాట్ ఇలా మరెన్నో ప్రముఖ కట్టడాలు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయన్నారు. రాష్ట్ర పరిపాలన విభాగం ఎఫ్‌టీఎల్‌లో ఉన్నప్పుడు లేని ఇబ్బంది పేదల ఇండ్లు ఉంటే ఇబ్బంది ఏమిటని అని ప్రశ్నించారు. అభివృద్ధికి తాము మద్దతు ఇస్తామని, కానీ పేదలు ఇబ్బందులు పెట్టొద్దని సూచించారు.

## మాది ముమ్మాటికీ ప్రజా ఎజెండా

(మొదటి తరువాయి)

ఆరోపణలు గుప్పిస్తున్నాయి. హైడ్రా పేరుతో తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తప్పుడు ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారంటూ విపక్షాలపై ఆయన మండిపడ్డారు. హైడ్రాపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలపై అపోహలు సృష్టిస్తున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అసహనం వ్యక్తం చేశారు. తప్పుడు ఆరోపణలు చేస్తూ.. ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు మేలు చేయాలనే ఆలోచనే తప్ప.. తమకు ఎలాంటి వ్యక్తిగత అజెండా లేదన్నారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో భట్టి మాట్లాడారు. 2014 నుంచి 2023 మధ్య కాలంలో హైదరాబాద్, చుట్టు పక్క ప్రాంతాల్లో ఆక్రమణకు గురైన చెరువుల వివరాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులతో కలిసి భట్టి వివరించారు.ఇది ప్రజా ప్రభుత్వం.. పారదర్శకమైన ప్రభుత్వం. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు నిరాధార ఆరోపణలు చేస్తున్నాయి. హైదరాబాద్‌లోని చెరువులు ప్రజల ఆస్తి అన్నారు. హైదరాబాద్ అంటేనే రాక్స్, లేక్స్, పార్క్స్. ఇవి హైదరాబాద్‌ను మరింత ఆకర్షణీయంగా మార్చాయి. నగరంలో గత కొన్నేళ్లుగా చెరువులు మాయం అవుతున్నాయి. మూసీని ఆధునికీకరించాలని గతంలో చాలా ప్రయత్నాలు జరిగాయి. శాటిలైట్ మ్యాప్‌ల ద్వారా చెరువుల ఆక్రమణలను గుర్తిస్తున్నాం అని భట్టి వివరించారు. రాష్ట్ర విభజన జరిగే నాటికి ఎన్ని చెరువులు ఉన్నాయి.. ఇప్పుడెన్ని ఉన్నాయి అనే వివరాలు సేకరిస్తున్నాం. హైడ్రాను తీసుకొచ్చింది సీఎం కోసమో, మంత్రుల కోసమో కాదు కదా. చెరువులు అన్యాక్రాంతం కాకుండా కొత్త నిబంధనలు తెచ్చుకున్నాం. చెరువులను భవిష్యత్ తరాలకు అందించాల్సి ఉందని భట్టి వివరించారు.

# ప్రభుత్వ ఉద్యోగులు రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగ స్వాములు కావాలి

ప్రజా స్వేచ్ఛ/

కొత్తగా ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరుతున్న యువతీ యువకులు తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కోరారు. "ఇది ఉద్యోగం కాదు. ఒక భావోద్వేగం. ఉద్యోగాన్ని ఉద్యోగంగా కాకుండా ఒక బాధ్యతగా నిర్వర్తించాలి" అని ఉద్భోదించారు .ప్రజాపాలనలో కొలువుల పండుగ పేరుతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అగ్రికల్చర్ ఆఫీసర్స్, రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రిన్సిపల్స్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్, లైబ్రేరియన్స్ తదితర 1635 పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా ఉద్యోగ నియామకాల పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం గారు పలు అంశాలపై మాట్లాడారు.కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్నప్పుడు ఎంతటి ఉత్సాహంతో చేస్తారో ఉద్యోగ విరమణ చేసే సందర్భంలో కూడా అంతే ఉత్సాహం ఉండేలా పని చేయాలి.ఎంతో మంది యువకుల బలిదానాలపైన తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. ఆ బాధ్యతను గుర్తెరిగే అత్యంత ప్రాధాన్యతగా ఉద్యోగ నియామకాలు చేపడుతున్నాం. అధికారం చేపట్టిన 90 రోజుల్లో 30 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ నియామక పత్రాలు అందించాం. దసరా పండుగ శుభసందర్భంలో కుటుంబాల్లో ఆనందం నింపాలని 11,062 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తున్నాం.





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

తెలంగాణ పునర్నిర్మాణంలో భాగంగా చేపడుతున్న రీజినల్ రింగ్ రోడ్డు, మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్, ఫోర్త్ సిటీ వంటి వాటిల్లో కొత్తగా ఉద్యోగాల్లో చేరిన వారు భాగస్వాములు కావాలి.
హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ, హైకోర్టు, ఉస్మానియా హాస్పిటల్, అసెంబ్లీ భవనాల వంటి చారిత్రక కట్టడాలు, నాగార్జున సాగర్, శ్రీశైలం, శ్రీరాంసాగర్, నిజాం సాగర్, హిమాయత్‌సాగర్, ఉస్మాన్ సాగర్ లాంటి గత ప్రాజెక్టుల వైభవాలను వివరిస్తూ కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్న ఇంజనీర్లు అటువంటి నిర్మాణాల నాణ్యత, ప్రమాణాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. మురికి కూపంగా మారి విషం చిమ్ముతున్న మూసీని ప్రక్షాళన చేపట్టాం. గత నిర్లక్ష్యం కారణంగా ఇప్పటికే అనేక జీవితాలు మూసీలో మగ్గిపోయాయి. ఆ కుటుంబాలను బాగుపరిచేందుకు మంచి ఇళ్లు, వారి పిల్లలకు స్కూలు సౌకర్యాలు కల్పించే ఏర్పాట్లు చేస్తున్నాం.మూసీ ప్రక్షాళ కోసం గత ఆరు నెలలుగా 33 టీమ్‌లతో సర్వే చేయించాం. పేద వారి కష్టం నష్టం తెలిసిన వాడిగా నిర్వాసితులందరికీ మంచి జీవితం అందిస్తాం. ఈ కార్యక్రమంలో మంత్రివర్గ సహచరులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగారు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**-తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి ఒక ప్రకటనలో తెలియజేశారు**

## ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమిస్తాం

-మంత్రి పొంగులేటి



ప్రజా స్వేచ్ఛ/

రాష్ట్ర ప్రజలు కోరుకున్నట్లు, రైతుల సమస్యలు పరిష్కాం ౼మయ్యేట్లు.. సామాన్యుడికి సైతం రెవెన్యూ సేవలు అందుబాటులో ఉండేలా కొత్త చట్టాన్ని తీసుకొస్తున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు.ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధి.కారిని నియమిస్తామని,కొత్త రెవెన్యూ చట్టం రాక ముందే ఈ విషయమై తుది నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు.గత ప్రభుత్వం లాగా తొందరపాటు చర్యలు తీసుకుని రైతులను సమస్యల కూపంలోకి నెట్టబోమని స్పష్టం చేశారు.

**-త్వరలోనే తెలంగాణలో కొత్త రెవెన్యూ చట్టం**

దేశానికి రోల్ మోడల్‌గా ఉండేట్లు కొత్త రెవెన్యూ చట్టం-2024ను తీసుకురానున్నట్లు తెలంగాణ రాష్ట్ర సర్కార్ స్పష్టం చేసింది.గత ప్రభుత్వం అమలు చేసిన ధరణి పోర్టల్‌తో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యల నుంచి విముక్తి చేసేందుకు వీలుగా ఈ చట్టం ఉంటుందని స్పష్టం చేసింది.ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని 272 మంది స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు,డిప్యూటీ కలెక్టర్లతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ ఆదివారం ఎంసీహెచ్‌ఆర్‌డీలో సమావేశమయ్యారు.

## ధర్పల్లి నరసింహ వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను






తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ప్రజా స్వేచ్ఛ

ధర్పల్లి నరసింహ గారు మన కులానికి ఎంతో సేవ చేసి ఉన్నారు వారి ఆధ్వర్యంలో ఎల్బీనగర్లో నిర్మించిన హాస్టల్ భవనం ఎందరో విద్యార్థులకు ఆశ్రయం కల్పించింది వారు కులం అభివృద్ధికి అమూల్యమైన సేవలు అందించారు వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను

**తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి ఒక ప్రకటనలో తెలియజేశారు**

## ఏపీ సీఎం చంద్రబాబు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు





ఏపీ సీఎం చంద్రబాబు నాయుడును కలిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మల్లారెడ్డి,మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి నేను టీడీపీలో చేరుతాను.. మళ్లీ అందరం కలిసి టీడీపీకి పూర్వ వైభవం తెస్తాం.చంద్రబాబు నాయుడు వల్ల హైదరాబాద్ అభివృద్ధి చెందింది. తెలంగాణలో ఇంకా టీడీపీ అభిమానులు చాలా మంది ఉన్నారు.. తెలంగాణలో టీడీపీకి మళ్లీ పూర్వ వైభవం తీసుకోస్తాం - మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి

## సీతక్క క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు.

ప్రజా స్వేచ్ఛ/

జనగామ నుంచి మెదక్ జిల్లా కేంద్రానికి వెళ్తున్న మంత్రి సీతక్క చేర్యాల మండలంలోని ముస్త్యాల గ్రామ సమీపంలో రెండు వాహనాలు ఢీ కొనగా తమ వాహనాన్ని ఆపిన సీతక్క క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు.





# హీరో నాగార్జున పిటిషన్‌పై నాంపల్లి కోర్టులో విచారణ?

హైదరాబాద్:

తెలంగాణ మంత్రి కొండా సురేఖపై సినీ నటుడు అక్కినేని నాగార్జున వేసిన పిటిషన్?పై నాంపల్లి మనోరంజన్ కోర్టులో ఇవాళ(సోమవారం) విచారణ జరిగింది. నాగార్జున తరపున వాదనలను సీనియర్ కౌన్సిల్ అశోక్ రెడ్డి వినిపించారు. రేపు (మంగళవారం) పిటిషనర్ నాగార్జున స్టేట్మెంట్ రికార్డ్ చేస్తామని కోర్ట్ తెలిపింది. రేపు కోర్ట్?కు నాగార్జున హాజరు కానున్నారు. నాగార్జునతో పాటు సాక్షుల వాంగ్మూలాలని రేపే నమోదు చేయాలని నాగార్జున తరపున న్యాయవాది అశోక్ రెడ్డి కోరారు. తదుపరి విచారణను నాంపల్లి కోర్ట్ రేపటికి వాయిదా వేసింది.

**-మంత్రి కొండా సురేఖపై నాంపల్లి కోర్టులో పరువునష్టం దావా**

కాగా.. తెలంగాణ అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ.. హీరో నాగార్జున కుటుంబంపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఇప్పటికే సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు సురేఖ వ్యాఖ్యలను ఖండించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లీగల్ నోటీసులు పంపగా.. తాజాగా హీరో నాగార్జున నాంపల్లి కోర్టులో పరువునష్టం దావా వేశారు. తమ కుటుంబ గౌరవాన్ని, ప్రతిష్టను దెబ్బతీసేలా సురేఖ వ్యాఖ్యలు చేశారంటూ నాగార్జున న్యాయస్థానాన్ని



ఆశ్రయించారు. మంత్రి సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ వ్యాజ్యంపై కోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఆసక్తిగా మారింది.

**-పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు..**

కొండా సురేఖ వ్యాఖ్యలపై నాగార్జున కోర్టులో పరువునష్టం దావా వేయగా.. బీఆర్ఎస్ మహిళా నేతలు సురేఖ వ్యాఖ్యలను ఖండిస్తూ బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మరోవైపు సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు సురేఖ వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. టాలీవుడ్ ప్రధాన తారలంతా మంత్రి సురేఖ వ్యాఖ్యలను ఖండిస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేశారు. తమ రాజకీయ ప్రయోజనాల కోసం సినీ పరిశ్రమలోని వ్యక్తులను టార్గెట్ చేయడం సరికాదని పలువురు సినీ రంగ ప్రముఖులు ఆవేదన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.

**అసలేం జరిగింది..**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై రాజకీయ విమర్శలు చేస్తూ మంత్రి కొండా సురేఖ హీరో నాగార్జున కుటుంబం పేరును ప్రస్తావిస్తూ కొన్ని అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై నాగార్జున, సమంతతో పాటు సినీ రంగ ప్రముఖులంతా స్పందించారు. ఎట్టి పరిస్థితుల్లో మంత్రి వ్యాఖ్యలు ఆమోదయోగ్యం కాదన్నారు. మరోవైపు కేటీఆర్ సైతం అదే స్థాయిలో స్పందిస్తూ కొండా సురేఖకు లీగల్ నోటీసులు పంపించారు. హీరో నాగార్జున కుటుంబం పేరును ప్రస్తావించినందుకు చింతిస్తున్నట్లు కొండా సురేఖ ప్రకటించినప్పటికీ.. ఆమె వ్యాఖ్యలు మాత్రం తీవ్ర దుమారం రేపుతున్నాయి. హీరో నాగార్జున తన పరువుకు భంగం కలిగిందంటూ కోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో ఈ పిటిషన్‌పై కోర్టులో ఈరోజు విచారణ జరిగింది..

# ఘనంగా నవరాత్రి వేడుకలు...

ప్రజా స్వేచ్ఛ/

ఇబ్రహీంపట్నం మండల ఆఫీస్ ఎదురుగా ఫ్రెండ్స్ అసోసియేషన్ నవరాత్రి వేడుకలు రిజిస్టర్ నెంబర్ 2600 /91, నవరాత్రి ఉత్సవాలు ఈ రోజు స్వస్తిశ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షణాయనం ఆశ్వీజ శుద్ధ పంచమి సోమవారం ఈరోజు అన్నపూర్ణాదేవి అవతారంలో ఈ నవరాత్రుల్లో మాత్రమే మహా మహిమాన్విత అమ్మవారి ప్రత్యేక పూజలు అభిషేకాలు ప్రతిరోజు చండీ హోమాలు నిర్వహించి ప్రతిరోజు పలు రకాలు విశేషా అలంకారాలు బ్రహ్మశ్రీ మహా వేద పండితులచే అష్టావధాని చే ప్రవచనాలు వేద పండితులచే లలితా సహస్రనామాలతో వేద మంత్రాలచే ప్రతినిత్యం గణపతి పూజ కుంకుమ పూజ అఖండ దీపారాధన లక్ష్మీ గణపతి హోమం గాయత్రి అన్నపూర్ణాదేవి హోమం అమ్మవారికి నిత్య పూజలు చండి పారాయణం కుంకుమార్చనలు మహాభిషేకాలు మహా నైవేద్యాలు అతి ఘనంగా వైభవంగా భక్తుల మధ్యలో పిల్లలు పెద్దలు మహిళా మణులు ముత్తైదువులు అందరూ కలిసి హోమ పూజా కార్యక్రమంలో అమ్మవారికి పంచారతులు పంతులు గార్లచే ఆశీర్వచనములు భక్తి పాటలు భజనలు జరుగుచున్నవి హారతులు తీర్థ ప్రసాదములు సమర్పించబడుచున్నవి అమ్మవారి విశేష పలు దర్శనాలు దర్శించి అనుగ్రహ పాత్రులు అవుతున్నారు విశేష కార్యక్రమం



లు జరుగుచున్నవి ఈరోజు ముఖ్య అతిథులుగా తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి గారు తరిగొప్పుల అమరేందర్ ప్రజాపతి గారు టి పి సి సి లీగల్ సెల్ హ్యూమన్ రైట్స్ ఆర్ టి ఐ డిపార్ట్మెంట్ స్టేట్ కన్వీనర్ మరియు ఇబ్రహీంపట్నం వాసులు ఇరు ప్రక్కల గ్రామాల వారు మండలాల నుండి జిల్లాలో వారిగా చాలామంది భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారి తమ భక్తి కొద్దీ పసుపు కుంకుమలు చీర సారీలు ఓడి బియ్యం సమర్పించుకొని అమ్మవారి కృపకు పాత్రులు అవుతున్నారు ఫ్రెండ్స్ అసోసియేషన్ సేవా గ్రూపు ఇంచార్జ్ సిబ్బంది వారు రవిరాజు మరియు కాలనీవాసులు బంధుమిత్రులు విజయదశమి పండుగ ప్రాముఖ్యతను చాటుతూ విశిష్టతను తెలియజేస్తున్నారు చిన్నారులు నవదుర్గల వేషధారణతో శ్రీ శక్తి సామర్థ్యాలను తెలియజేస్తూ మహిషాసుర వద రావణ సంహారం శమీ పూజ ఆయుధ పూజ బొమ్మ ల కొలువు వంటి ఎంతో ఆకర్షనీయంగా మన సంస్కృతి ఇతిహాసాల గొప్పదనాన్ని ప్రశంసించారు అమ్మవారు శక్తి స్వరూపిణి అని విద్యాసంపదలకు నిలయమని ఆమెను ఆదర్శంగా తీసుకొని ఆడపిల్లలు ధైర్యంతో సమస్యలను ఎదుర్కోవాలని శక్తి స్వరూపమైన స్త్రీలు మానవుని జీవితంలో అడుగడుగునా ఆసరాగా ఉంటారని అటువంటి ఆడబిడ్డలను గౌరవించడం మన హిందువుల కర్తవ్యం అని ఈ పండుగను ప్రాంతాలవారీగా దసరా బతుకమ్మ రావణ సంహారం మొదలగు పండుగలు విధి విధానాలుగా జరుపుకుంటారని ఆ చల్లని తల్లి కరుణ అందరిపై ఉండాలని అందరికీ మరోసారి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు అన్న ప్రసాదములు స్వీకరించి భజనల తో భక్తి పాటలు పాడుచు చాలామంది భక్తులతో ఆహ్లాదకరంగా అంగరంగ వైభవంగా కార్యక్రమంలో జరిపి పల్లకి సేవలో పాల్గొంటూ ప్రతినిత్యం తీర్థప్రసాదాలు స్వీకరిస్తూ ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ అసోసియేషన్ సేవా ఇంచార్జి కమిటీ వారు ప్రతినిత్యం అన్నప్రసాదాలు వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ప్రతి ఒక్కరూ అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి ఆశీస్సులు పొందుచున్నారు

## ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**-నెంబర్ ప్లేట్ లేని 40 ఆటోలకు జరిమాణ**

**-ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్.**



**భద్రాచలం:** ప్రజా స్వేచ్ఛ/
వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్ అన్నారు. పట్టణంలోని గత రెండు రోజులుగా నెంబరు ప్లేటు లేని అటోలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో 40 ఆటోలను గుర్తించి, ఆదివారం స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు జరనామా విధించడం జరిగింది. అనంతరం ఆటోలకు నెంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసి, ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మధు ప్రసాద్ మాట్లాడుతూ... వాహనదారులందరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. ఆటో డ్రైవర్లు వాహనాలకు ప్లేట్ నెంబర్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. నెంబర్ ప్లేట్ లేని ఆటోలపై స్పెషల్ డ్రైవ్ నిర్వీర్యంగా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## జన సేన పార్టీలో చేరిన కుంజం సత్యనారాయణమ్మ....

**-మంత్రి కందుల దుర్గేష్ పార్టీ కండువా కప్పి ఆహ్వానం...**



**ఎటపాక:** ప్రజా స్వేచ్ఛ/
సంఘ సేవకురాలు కుంజం వీర వెంకట సత్యనారాయణమ్మ ఎటపాక జనసేన పార్టీ మండల అధ్యక్షులు మారాసు గంగాధర్ ఆధ్వర్యంలో సోమవారం రాజమహేంద్రవరం లోని టూరిజం ,సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ క్యాంపు కార్యాలయంలో మంత్రి పార్టీ కడువా వేసి జనసేన పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సంధర్భంగా సత్యనారాయణమ్మ మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన మండల అధ్యక్షులు గంగాధర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ సిద్దాంతాలు,ఆశయాలకు కట్టుబడి పార్టీ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కష్టపడతానని అన్నారు.

## నాలపై బ్రిడ్జి నిర్మాణం కొరకు వినతి పత్రం



**కూకట్ పల్లి** ప్రజా స్వేచ్ఛ/
బాలానగర్ డివిజన్ పరిధిలోని కళ్యాణ్ నగర్ నుంచి నవజీవన్ నగర్ కు నాలాపై బ్రిడ్జి నిర్మించాల్సిందిగా కోరుతూ కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ కి సోమవారం బాలనగర్ లోని పార్టీ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. నాయకులు లక్ష్మయ్య, రామ్మోహన్, పులి శ్రీకాంత్ ,పులి శివ ,తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి** ప్రజా స్వేచ్ఛ/
శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీదు బండ లో దసరా పర్వదినం సందర్భంగా శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ దుర్గాదేవి అమ్మవారి మండపంలో జరిగిన పూజ కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి పి ఎస్ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా పి ఎస్ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి వేడుకలను ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవలని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో , శాంతి సౌభాగ్యలతో జీవించాలని పి ఎస్ సి చైర్మన్ గాంధీ ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో మరబోయిన రాజు యాదవ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మల్లేష్ యాదవ్,కోడిచెర్ల రాములు, మల్లేష్ గౌడ్, రాజు యాదవ్, శశాంక్, పవన్ మరియు కాలనీ వాసులు ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వానాకాలం.. ధాన్యం కొనుగోళ్లకు సన్నద్ధం..!!

ప్రజా స్వేచ్ఛ
వానాకాలం వరి ధాన్యం సేకరణకు అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. ధాన్యం సేకరణలో పారదర్శకథ, నాణ్యత ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకొచ్చిన రైతులకు మద్దతు ధర, లోడింగ్, అన్ లోడింగ్ తదితర సమస్యలు పునరావృతం కాకుండా కొనుగోలు ప్రక్రియ సాఫీగా నిర్వహించేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకెళుతున్నారు.4 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సేకరణ లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా 417 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించిన నేపథ్యంలో తేమ యంత్రాలు, ఎలక్ట్రానిక్ కాంటాలు, టార్పాలిన్ కవర్లు, గన్నీ బ్యాగులు సమకూర్చుకునే పనిలో సంబంధిత శాఖ అధికారులు నిమగ్నమయ్యారు. మల్లన్న సాగర్, రంగనాయక సాగర్, కొండపోచమ్మ సాగర్, అనంతగిరి ప్రాజెక్టుల నిర్మాణంతో రైతులు వరి సాగుకు మొగ్గు చూపారు. వ్యవసాయ శాఖ అధికారుల లెక్కల ప్రకారం ఈ సీజన్ లో జిల్లా వ్యాప్తంగా 3లక్షల 68 వేల 461 లక్షల ఎకరాల్లో ( దొడ్డు రకం వరి 3 లక్షల 4 వేల ఎకరాల్లో, సన్న వడ్లు 64 వేల ఎకరాల్లో ) వరి సాగు చేశారు. ఈ మేరకు సుమారు 8 లక్షల 47 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ( దొడ్డు వడ్లు 7 లక్షల మెట్రిక్ టన్నుల, సన్న రకం వడ్లు లక్ష 47 వేల మెట్రిక్ టన్నుల) దిగుబడి వచ్చే అవకాశం ఉందని వ్యవసాయ, పౌర సరఫరాల అధికారులు అంచనా వేశారు. అందులో 4లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ( దొడ్డు రకం వరి ధాన్యం 3 లక్షల 25 వేలు మెట్రిక్ టన్నులు, సన్న రకం వరి ధాన్యం 75 వేలు మెట్రిక్ టన్నుల) కొనుగోలుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఏ గ్రేడ్ వరి ధాన్యం క్వింటాల్ కు రూ. 2320, కామన్ రకం వరి ధాన్యం క్వింటాల్ కు రూ.2300 చెల్లించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికి తోడు ఈ సీజన్ నుంచి సన్న వడ్ల కు రూ.5 వందల బోనస్ చెల్లించనున్నారు. అయితే సన్న రకం ధాన్యాన్ని కామన్ గ్రేడ్ కింద తీసుకుంటారా, గ్రేడ్ ఏ కింద తీసుకుంటారా అనే విషయమై స్పష్టత లేదు. 417 కొనుగోలు



కేంద్రాలువానాకాలం వరి ధాన్యం కొనుగోలు కోసం జిల్లా వ్యాప్తంగా 417 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఐకేపీ ఆధ్వర్యంలో 211, పీఏసీఎస్ ఆధ్వర్యంలో 2 వందల, మెప్మా ఆధ్వర్యంలో 6 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. అందులో సన్న రకం ధాన్యం కొనుగోలు కోసం జిల్లా లో 60 నుంచి 70 సెంటర్లకు ఏర్పాటు చేయనున్నారు. సన్న రకం ధాన్యాన్ని నిర్ధారించేందుకు వంద వరకు మైక్రో మీటర్లు తెప్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. గన్నీ బ్యాగుల కొరత వరి ధాన్యం సేకరణలో ప్రతి సీజన్ లో గన్నీ బ్యాగుల కొరత ప్రధాన సమస్యగా ఉంటుంది. వానాకాలం సీజన్ కు సంబంధించి జిల్లాలో కోటి గన్నీ బ్యాగులు అవసరం ఉంటాయని అధికారులు లెక్క తేల్చారు. ఈ మేరకు 40 లక్షల గన్నీ బ్యాగులు అందుబాటులో ఉన్నాయి. మరో 60 లక్షల గన్నీ బ్యాగులకు గాను కొత్తవి 35 లక్షలు, పాతవి 25 లక్షల గన్నీ బ్యాగులు కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించినట్లు తెలిసింది. రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు చేస్తాం. గన్నీ సంచులు టార్ఫాలిన్, తేమ గెలిచే యంత్రాలు, ప్యాడీ



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

క్లీనర్లు వంటి యంత్రాలను సిద్ధం చేస్తున్నాం. సన్న రకం ధాన్యాన్ని నిర్ధారించేందుకు మైక్రో మీటర్లను తెప్పిస్తున్నాం.-పౌర సరఫరాల సంస్థ డీఎం ప్రవీణ్

**-తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి ఒక ప్రకటనలో తెలియజేశారు**

# సింగరేణి కార్మికులకు లాభాల బోనస్ చెక్కులు పంపిణీ

**-డిప్యూటీ సీఎం భట్టి**

ప్రజా స్వేచ్ఛ/
సింగరేణి కార్మికులకు ప్రజా భవన్ వేదికగా బోనస్ చెక్కుల పంపిణీ కార్య క్రమం ఈరోజు ఘనంగా నిర్వహించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా కార్మికులు బోనస్ చెక్కులు అందుకున్నారు. ఈ ఏడాది సింగరేణికి రూ.2412 కోట్ల లాభం రాగా.. అందులో 33 శాతం అంటే రూ.796 కోట్ల ను కార్మికులకు ప్రభుత్వం బోనస్‌గా ప్రకటించిన సంగతి తెలిసందే. దాదాపు 42 వేల మంది కార్మికులకు ఒక్కొక్కరికి రూ. 1.90 లక్షల చొప్పున బోనస్‌గా అందుకుంటు న్నారు. సింగరేణిలో పనే చేసే కాంట్రాక్ట్ కార్మికులకు కూడా ఈ ఏడాది రూ. 5 వేల బోనస్ ప్రకటించారు. చెక్కుల పంపిణీ కార్యక్ర మంలో మాట్లాడిన డిప్యూటీ సీఎం భట్టి.. సంస్థలో ఔట్ సోర్సింగ్, రెగ్యులర్ ఎంప్లాయిస్ మధ్య ఖర్చు విషయంలో వ్యత్యాసం చాలా ఉందని అన్నారు. తమ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ శ్రమదోపి డీని సహించదని అన్నారు. అందుకే ఈ వ్యత్యాసాన్ని తగ్గించడంపై తమ ప్రభు త్వం దృష్టి సారిస్తుందని అన్నారు. సింగరేణిలో మినిమం వేజెస్ పెంచడానికి




తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. అవసరమైతే ప్రత్యేకంగా ఓ కమిటీ వేసి కాంట్రాక్ట్, రెగ్యులర్ ఎంప్లాయిస్ మధ్య ఉండే వేతనాల వ్యత్యాసాన్ని తగ్గించడానికి తమవంతుగా ప్రయత్ని స్తామని డిప్యూటీ సీఎం భట్టి స్పష్టం చేశారు. సింగరేణి గనుల్లో పని చేసే కార్మికులు వైద్యం కోసం బయటకు వెళ్లే అవసరం లేకుండా చూస్తామన్నారు. సింగరేణి భూమిని కేటాయిస్తే.. అక్కడ యంగ్ ఇండియా ఇంగిగ్రేటెడ్ స్కూల్స్‌ని పైలెట్ ప్రాజెక్ట్‌గా కింద నిర్మిస్తామని అన్నారు. పెన్షన్ విషయంలోనూ అధ్యయనం చేస్తామని.. ప్రస్తుతం రూ.8 లక్షలుగా



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ఉన్న పెన్షన్‌ను రూ.10 లక్షల వరకు పెంచేందుకు ప్రభుత్వం తరపున కృషి చేస్తామని కార్మికులకు భరోసా ఇచ్చారు..

**-తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి ఒక ప్రకటనలో తెలియజేశారు.**

# హైడ్రా కూల్చివేతలలో ప్రభుత్వం పురాలోచన

ప్రజా స్వేచ్ఛ
ఓవైపు అక్రమ నిర్మాణాలకు మార్కింగ్ మరోవైపు చెరువులు ప్రభుత్వ స్థలంలోని నిర్మాణాల కూల్చివేతలు వాటిని వ్యతిరేకిస్తూ బాధి తుల నుంచి నిరసనలు పెరిగిపోవడంతో ప్రభుత్వ అధికార వర్గాలు పురాలోచనలో పడ్డాయి..దీంతో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పరిధిలోని చెరువులపై సమగ్ర సర్వే నిర్వహించా లని అధికారులను ఆదేశించినట్లు సమాచారం. గ్రేటర్‌లోని చెరువుల విస్తీర్ణం, FTL, బఫర్‌జోన్‌లను గుర్తించాలని నిర్ణయం తీసుకుంది. ఇక మూడు నెలల్లో సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వే పూర్తయ్యాక వెబ్‌సైట్‌లో వివరాలు పొందుపరిచే అవకాశం ఉంది. అయితే సర్వే పూర్తయ్యే వరకు హైడ్రా కూల్చివేతలు నిలిపివేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇటీవలే ఎఫ్టీఎల్, బఫర్ జోన్ లో ఆక్రమణలు హైడ్రా కూల్చివేసిన సంగతి తెలిసిందే. ఈ కూల్చివేత లపై కొందరు హైకోర్టులో పిటిషన్



వేశారు. అయితే విచారణ సందర్భంగా చెరువుల FTL పరిధిని నిర్ధారించారా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది హైకోర్ట్. ఈ క్రమంలోనే ముందుగా ఎఫ్ టీఎల్, బఫర్ జోన్ లను గుర్తించాలని ఆదేశించింది ప్రభుత్వం. మరి అప్పటి వరకు హైడ్రా కూల్చివేతలు ఉంటాయా లేదా అన్న దానిపై సందిగ్ధత నెలకొంది.

**-తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి ఒక ప్రకటనలో తెలియజేశారు.**



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

# గ్రామ సమస్యలు పరిష్కరించడంలో సిపిఎం ఎల్లప్పుడూ ముందుంటుంది..




ముస్త్యాల సిపిఎం పార్టీ గ్రామ మొదటి శాఖ కార్యదర్శిగా గుండ్రా రవీందర్ ఎన్నికయ్యారు.




ముస్త్యాల గ్రామ సిపిఎం పార్టీ రెండవ శాఖ కార్యదర్శిగా ఎండి ఎజాస్ ఎన్నికయ్యారు.







ముస్త్యాల గ్రామ సోషల్ మీడియా ఇన్చార్జిగా కొంగరి చంద్రమౌజుందార్ ఎన్నికయ్యారు.




–ఆముదాల మల్లారెడ్డి...

ప్రజా స్వేచ్ఛ/అక్టోబర్ 7 ముస్త్యాల

గ్రామంలో నెలకొన్న ప్రజల సమస్యలు, రైతుల సమస్యలు పరిష్కరించడంలో సిపిఎం ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి పోరాడుతుందని సిపిఎం పార్టీ నిర్వహించే పోరాటాల్లో ముత్యాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఎండి ఎజాస్ అధ్యక్షతన సిపిఎం ముత్యాల గ్రామ శాఖ మహాసభ జరిగింది ఇందులో ముఖ్యఅతిథిగా మల్లారెడ్డి పాల్గొని మాట్లాడుతూ గ్రామంలో కోతులు విపరీతంగా ఉండడంవల్ల రైతుల పంటలకు విపరీతమైన నష్టం వాటిల్లుతుందని కూరగాయల పంటలను సాగు చేసే పరిస్థితి లేదని కోతుల బెడద నుండి రైతాంగాన్ని కాపాడేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, గత నాలుగైదు సంవత్సరాల నుండి గ్రామంలో పశువుల దావకాన లో డాక్టర్ లేక మూతబడి ఉన్నదని వెంటనే డాక్టర్ను నియమించి పశువుల ఆసుపత్రిని తెరిపించాలని, గత పది సంవత్సరాల నుండి ఇల్లు ఇండ్ల స్థలాలు లేని నిరుపేద కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని పెన్షన్లు రేషన్ కార్డుల కోసం సిపిఎం పోరాడుతుందని సిపిఎం పోరాటాలకు ముత్యాల గ్రామ ప్రజలు మద్దతు ఇవ్వాలని పోరాటాల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. పార్టీ సిద్ధాంతం నచ్చని స్వార్ధపరులు తమ అవసరాలకు వస్తు పోతూ ఉంటారని నిరంతరం ప్రజా శ్రేయస్సు కోరి ప్రజా సమస్యల పరిష్కారానికి చివరి వరకు ఉండేవారే నిజమైన కమ్యూనిస్టు కార్యకర్తలని వారికి ఎల్లప్పుడూ పార్టీ అండగా ఉంటుందని స్వార్ధపరులు సిపిఎం పార్టీలో ఈముడలేరని అన్నారు. అనంతరం శాఖ కార్యదర్శిగా మొదటి శాఖకు గుండ్ర రవీందర్, రెండవ శాఖకు ఎం డి ఎజాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామ సోషల్ మీడియా ఇన్చార్జిగా కొంగరి చంద్రమౌజుందారును ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో , టౌన్ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, మండల కమిటీ సభ్యులు గొర్రె శ్రీనివాస్, ఎండి కరీం, రేపాక కుమార్, టౌన్ కమిటీ సభ్యులు ముస్త్యాల ప్రభాకర్, బోయిన మల్లేశం, చింతకింది డానియల్,పాషా, బ్రహ్మయ్య, కర్ణ కంటి నాగరాజు, గోగురు చంద్రకళ, కొంగరి వరలక్ష్మి,తార, తదితరులు పాల్గొన్నారు.



# బిజినెస్

## త్వరలో పెరగనున్న సిమెంట్ ధరలు!




సిమెంట్ ధరలు భగ్గుమనే అవకాశాలనున్నాయి. గత కొన్ని రోజులుగా నిలకడ స్థాయిలో ఉన్న ధరలు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడు, నాలుగో త్రైమాసికాల్లో వీటి ధరలు పెంచేందుకు కంపెనీలు సిద్ధమవుతున్నాయని సెంట్రమ్ నివేదిక వెల్లడించింది. తొలి ఆరు నెలల్లో అత్యధికంగా వర్షాలు కురియడంతో డిమాండ్ భారీగా పడిపోయిందని, రెండో అర్థభాగం నాటికి డిమాండ్ 5 శాతంగా ఉంటుందని, దీంతో కంపెనీలు సిమెంట్ ధరలను పెంచేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపింది. సార్వత్రిక ఎన్నికల తర్వాత కొత్తగా ఏర్పడిన ప్రభుత్వ వ్యయాలు ఆలస్యం కావడం, రుతుపవనాల ప్రభావంతో ఈ ఏడాది అత్యధికంగా వర్షాలు కురియడం డిమాండ్‌పై పిడుగు పడినట్లు అయింది. దక్షిణాదితోపాటు ఉత్తర, సెంట్రల్ ప్రాంతాల్లో సిమెంట్‌కు డిమాండ్ లేకపోవడంతో ఏడాది ప్రాతిపదికన డిమాండ్ 20 శాతం వరకు పడిపోయిందని తెలిపింది. ఇదే సమయంలో భవిష్యత్తులో డిమాండ్ ఉంటుందన్న అంచనాతో కంపెనీలు తమ ప్లాంట్ల సామర్థ్యాన్ని భారీగా పెంచుకున్నాయి కూడా

## దసరా అవ్వకుండానే దీపావళి సేల్ ప్రకటించిన యాపిల్..

అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్, ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సేల్ ముగింపు దశకు చేరుకోవడంతో భారతదేశంలో పండుగ విక్రయాలు జోరందుకున్నాయి . ఇప్పుడు యాపిల్ ఇండియా వెబ్‌సైట్‌తో పాటు ఆఫ్‌లైన్ స్టోర్‌లలో ప్రత్యేక సేల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ముఖ్యంగా దసరా హడావుడి పూర్తి అవ్వకుండానే దీపావళి సేల్‌ను ప్రకటించింది. ఈ సేల్‌లో యాపిల్ అన్ని ఉత్పత్తులపై నమ్మలేని తగ్గింపులను ప్రకటించింది. ముంబైలోని యాపిల్ బీకేసీ, న్యూఢిల్లీలోని యాపిల్ సాకెట్‌లో అందుబాటులో ఉన్న ఈ సేల్‌లో కస్టమర్‌ల కోసం డిస్కౌంట్‌లతో పలు ఉత్పత్తులను కూడా ఉచితంగా అందిస్తుంది. అయితే ఈ దీపావళి సేల్‌ను పరిమిత-కాల ఆఫర్ కింద ప్రకటించారు. ఐఫోన్ ఫ్లిప్‌కార్ట్‌లో ఈ పండుగ సీజన్‌లో అత్యధికంగా అమ్ముడవుతోంది, అయితే ఆపిల్ కూడా ఆకర్షణీయమైన ఆఫర్‌ను కలిగి ఉంది. ఐఫోన్ 15ని కొనుగోలు చేసే కస్టమర్‌లు బీట్స్ సోలో బడ్స్ ఫెస్టివ్ ఎడిషన్‌ను ఉచితంగా అందుకోవచ్చని ప్రకటించింది. ఇలాంటి ఎన్నో ఆఫర్లు ఈ సేల్‌లో అందుబాటులో ఉన్నాయి. ఈ నేపథ్యంలో యాపిల్ కంపెనీ ఇచ్చే తాజా ఆఫర్ల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. అలాగే ఐ ఫోన్ 16 సిరీస్ లాంచ్ అయిన తర్వాత ఐఫోన్ 15 ధర



రూ.10,000 తగ్గింది, 128జీబీ వేరియంట్ ప్రారంభ ధర రూ.69,900. అలాగే ఈ ఫోన్ కొనుగోలుపై నో-కాస్ట్ ఈఎంఐ కూడా అందుబాటులో ఉంటుంది. అమెరికన్ ఎక్స్‌ప్రెస్, యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐతో సహా ఎంచుకున్న బ్యాంక్ క్రెడిట్ కార్డ్‌లపై నో కాస్ట్ ఈఎంఐ అందుబాటలో ఉంటుంది. అలాగే మ్యాక్ బుక్ ఎయిర్ ఎం3 కొనుగోలుపై రూ.10,000 తక్షణ తగ్గింపును పొందవచ్చు. యాపిల్ కంపెనీలోని ఉత్పత్తులతో పాటు స్టాండర్డ్ వెర్షన్‌లతో సహా అన్ని ఐఫోన్ 16 సిరీస్ మోడల్‌లపై రూ. 5,000 తగ్గింపు అందిస్తున్నారు. అలాగే ఐ ఫోన్ ఎస్‌ఈపై రూ.2,000, ఐఫఓన్ 14, ఐఫోన్ 14 ప్లస్‌పై రూ.3,000 తగ్గింపు పొందవచ్చు . అలాగే ఐప్యాడ్ కొనుగోలుదారులు కూడా ప్రత్యేక తగ్గింపులన అందిస్తున్నారు. ఐ ప్యాడ్ ప్రో 11, ఐప్యాడ్ ప్రో 13లపై రూ.6,000 తగ్గింపు,ఐప్యాడ్ ఎయిర్ 11, ఐప్యాడ్ ఎయిర్ 13పై రూ.4,000 తగ్గింపును అందిస్తున్నారు. అలాగే ప్రామాణిక ఐప్యాడ్‌పై రూ.2,500 తగ్గింపు, ఐప్యాడ్ మినీ పై రూ.3,000 తగ్గింపు అందిస్తున్నారు. అలాగే యాపిల్ వాచ్‌లపై కూడా ప్రత్యేక తగ్గింపునలు అందిస్తున్నారు. యాపిల్ వాచ్ అల్ట్రా 2పై రూ.6,000 తగ్గింపు, యాపిల్ వాచ్ సిరీస్ 10పై రూ.4,000 తగ్గింపు, యాపిల్ వాచ్ ఎస్‌ఈ1పై రూ.2,000 తగ్గింపు అందుబాటులో ఉంది. యాపిల్ ఎయిర్ పాడ్స్‌పై తక్షణ తగ్గింపులు కూడా అందుబాటులో ఉన్నాయి. ఎయిర్ పాడ్స్ ప్రోపై రూ.2,000 తగ్గింపు, ఎయిర్ పాడ్స్ 4పై రూ.1,500 తగ్గింపుతో పాటు యాక్టివ్ నాయిస్ క్యాన్సిలేషన్‌తో యాపిల్ ఎయిర్ పాడ్స్‌పై రూ.1,500 తగ్గింపు, ఎయిర్ పాడ్స్ మ్యాక్స్ రూ.4,000 తగ్గింపు అందుబాటులో ఉంటుంది.

## సిట్రోన్ అండ్ జీప్ ఇండియా.. ఫెస్టివ్ ఆఫర్లు.. ఇవీ ప్రత్యేకతలు..!

ప్రముఖ కార్ల తయారీ కంపెనీలు సిట్రోన్ , జీప్ దసరా పండుగ సందర్భంగా కస్టమర్లకు స్పెషల్ ఆఫర్లు ప్రకటించాయి. ఈ నెల ఒకటో తేదీ నుంచి 31 వరకూ ఫెస్టివ్ క్యాంపెయిన్ ఆఫర్లు అందుబాటులో ఉంటాయి. ఈ ఆఫర్లలో స్పెషల్ సర్వీసులు, డిస్కౌంట్లు, సేల్స్ తర్వాత సర్వీసులపై ఎక్స్ క్లూజివ్ డిస్కౌంట్లు ఉన్నాయి.సిట్రోన్ ఇండియా ఫ్రీ ఫెస్టివ్ చెకప్స్ ఆఫర్ చేసింది. ఫెస్టివ్ కేర్ కార్నివాల్‌లో భాగంగా కార్ కేర్ ట్రీట్ మెంట్‌పై లేబర్ చార్జీల్లో 15 శాతం రాయితీ, సెలెక్టెడ్ యాక్సెసరీలపై 50 శాతం, సెలెక్టెడ్ మర్చండైజ్ పై 30 శాతం వరకూ రాయితీ అందిస్తుంది. నాలుగు టైర్ల రీప్లేస్ మెంట్ తోపాటు



ప్రతి కొనుగోలుపై రూ.1000 మర్చండైజ్ యాక్సెసరీస్ కూపన్ అందిస్తోంది. జీప్ ఇండియా సైతం ఫెస్టివ్ సీజన్ లో భాగంగా ఫ్రీ ఫెస్టివ్ చెకప్ ఆఫర్లు అందిస్తున్నది. సెలెక్టెడ్ విడి భాగాలు, లేబర్ చార్జీలపై 10 శాతం రాయితీ ఆఫర్ చేసింది. అలాగే కార్ కేర్ ట్రీట్ మెంట్ పై15 శాతం చార్జీలు, సెలెక్టెడ్ యాక్సెసరీలపై 30 శాతం డిస్కౌంట్, సెలెక్టెడ్ మర్చండైజ్ మీద 50 శాతం రాయితీ ఆఫర్ చేస్తోంది. కొత్త కస్టమర్లు రూ.2000 విలువైన మర్చండైజ్ కూపన్ అందిస్తుంది.

# స్పోర్ట్స్

## దంచిన పాండ్యా, సూర్య.. తొలి టీ20లో భారత్ ఘన విజయం

టెస్టు సిరీస్ విజయోత్సాహాన్ని టీమిండియా టీ20 సిరీస్‌లోనూ కొనసాగించింది. తొలుత బంగ్లాదేశ్‌ను కట్టడి చేసిన భారత్ స్వల్ప లక్ష్యాన్ని 11.5 ఓవర్లలోనే ఛేదించింది. హార్దిక్ పాండ్యా(39 నాటౌట్), సంజూ శాంసన్(29), సూర్యకుమార్ యాదవ్(29)లు బంగ్లాదేశ్ బౌలర్లను ఉతికేస్తూ బండరీల మోత మోగించారు. గ్వాలియర్‌లో 14 ఏండ్ల తర్వాత జరిగిన మ్యాచ్‌లో సూపర్ విక్టరీ కొట్టిన టీమిండియా మూడు టీ20ల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.దాంతో.. భారత స్కోర్ రాకెట్ వేగంతో దూసుకెళ్లింది. ఈ ముగ్గురు ఫటాఫట్ ఆడడంతో 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. మొదట బౌలర్ల విజృంభణతో బంగ్లాను కట్టడి చేసిన భారత్.. చిన్న లక్ష్యాన్ని ఆడుతూ పాడుతూ ఛేదించింది. ఓపెనర్‌గా వచ్చిన అభిషేక్ శర్మ(16), సంజూ శాంసన్(29)లు తొలి ఓవర్ నుంచే ఉతికేశారు. అయితే.. సంజూతో సమన్వయలోపంతో అభిషేక్



రనౌట్ కావడంతో 25 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఆ తర్వాత వచ్చిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (29) తన స్టయిల్లో రెచ్చిపోగా.. మాజీ సారథి హార్దిక్ పాండ్యా(39 నాటౌట్) సుడిగాలి ఇన్నింగ్స్ ఆడాడు ంండు టెస్టుల సిరీస్‌లో వైట్‌వాష్ అయిన బంగ్లాదేశ్ పోట్టి సిరీస్ తొలి మ్యాచ్‌లో తడబడింది. గ్వాలియర్ స్టేడియంలో భారత బౌలర్ల ధాటికి బంగ్లా టాపార్డర్ కుప్పకూలింది. పేసర్ అర్ష్‌దీప్ సింగ్(3/14), మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి(3/31)లు మూడేసి వికెట్లతో విజృంభించగా బంగ్లా ఆటగాళ్లతో సగం మంది కనీసం రెండంకెల స్కోర్ కూడా చేయలేకపోయారు. 10 ఓవర్లలోపే సగం వికెట్లు కోల్పోయిన జట్టును మెహిదీ హసన్ మిరాజ్(35), కెప్టెన్ నజ్ముల్ హుసేన్ శాంటో(27)లు ఆదుకున్నారు. దాంతో, బంగ్లాదేశ్ 19.5 ఓవర్లలో 127 పరుగులకు ఆలౌటయ్యింది. ఈ మ్యాచ్‌తో టీ20ల్లో అరంగేట్రం చేసిన మయాంక్ యాదవ్ అరుదైన ఘనత సాధించాడు. తొలి అంతర్జాతీయ మ్యాచ్‌లో మొదటి ఓవర్ మెయిడెన్ వేసిన మూడో భారత బౌలర్‌గా అతడు రికార్డు నెలకొల్పాడు. మయాంక్ కంటే ముందు అజిత్ అగార్కర్, అర్ష్‌దీప్ సింగ్‌ల పేరిట ఈ రికార్డు ఉంది.

## పంత్ బుర్ర అమోఘం.. అతడి వల్లే వరల్డ్ కప్ గెలిచాం



వెస్టిండీస్ గడ్డ మీద టీ20 వరల్డ్ కప్ ట్రోఫీ అందుకున్న క్షణం భారత క్రీడా చరిత్రలో చిరస్మరణీయం. పదిహేడేండ్ల పొట్టి ట్రోఫీ నిరీక్షణకు తెరపడిన రోజును అభిమానులు మర్చిపోలేరు. బార్బడోస్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన ఫైనల్లో ఓటమి అంచున నిలిచిన టీమిండియా అనూహ్యంగా విజయం సాధించింది. అయితే.. వరల్డ్ కప్ ట్రోఫీ సాధించడంలో వికెట్ కీపర్ రిషభ్ పంత్ పాత్ర ఎంతో ఉందని కెప్టెన్ రోహిత్ శర్మ తాజాగా వెల్లడించాడు. ఇంతకు అతడు ఏం చెప్పాడంటే..?వరల్డ్ కప్ ఆసాంతం దుమ్మురేపిన భారత జట్టు ఫైనల్లో తడబడింది. బార్బడోస్‌లో టీమిండియా నిర్దేశించిన 177 పరుగుల ఛేదనలో హెన్రిచ్ క్లాసెన్ విధ్వంసక బ్యాటింగ్‌తో భయపెట్టాడు. అక్షర్ పటేల్ వేసిన ఓవర్లో సిక్సర్ల మోతతో జట్టును గెలుపు వాకిట నిలిపాడు. ఆ దశలో పంత్ తన బుర్రకు పదును పెట్టి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు అని రోహిత్ చెప్పాడు. 'ది గ్రేట్ ఇండియన్ కపిల్ శర్మ షో'లో పాల్గొన్న భారత కెప్టెన్ జూన్ 30 బార్బడోస్‌లో పంత్ ఏం చేశాడో వివరించాడిలా. 'ఫైనల్లో ఒక దశలో దక్షిణాఫ్రికా విజయానికి 4 ఓవర్లలో 26 పరుగులు కావాలి. సరిగ్గా అప్పుడే పంత్ తెలివిగా ఆలోచించి ఫిజయోను పిలిపించాడు. అతడితో మోకాలి ప్యాడ్స్ వేయించుకున్నాడు. ఆతర్వాత దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ నెమ్మదించింది. పంత్ తీసుకున్న ఆ బ్రేక్ కారణంగా అప్పటికే జోరుమీదున్న క్లాసెన్, మిల్లర్‌ల ఫోకస్ తగ్గింది. ఆ క్షణం మ్యాచ్‌ను మలుపు తిప్పంది. మా విజయంలో పంత్ వ్యూహం భాగమే' అని రోహిత్ తెలిపాడు.పంత్ బ్రేక్ తీసుకున్న కాసేపటికే హార్దిక్ పాండ్యా ఓవర్లో క్లాసెన్ ఔటయ్యాడు. అనంతరం జస్ప్రీత్ బుమ్రా రెండు వికెట్లు తీసి సఫారీలను కోలుకోలేని దెబ్బ తీశాడు. ఇక.. ఫైనల్ ఓవర్లో డేవిడ్ మిల్లర్ కొట్టిన బంతిని బౌండరీ వద్ద సూర్యకుమార్ యాదవ్ కండ్లు చేదిరే రీతిలో క్యాచ్ అందుకున్నాడు. అంతే.. టీమిండియా రెండో సారి టీ20 వరల్డ్ విజేతగా నిలిచింది.

## ఖరీదైన ద్వీపం కొంటున్న ఫుట్‌బాలర్.. ధర ఎంతంటే..?

క్రికెటర్లు, ఫుట్‌బాల్ ఆటగాళ్లు, సినిమా తారలు ఖరీదైన భవంతులు కొనడం చూశాం. వీదేశాల్లో అయితే కొందరు ఫుట్‌బాల్ ప్లేయర్లు సొంతంగా దీవులను కొనేస్తుంటారు. ప్రకృతి రమణీయత, చుట్టూరా నీ తాజాగా ఈ జాబితాలో బ్రెజిల్ యువకెరటం నెయ్‌మర్ జూనియర్ చేరనున్నాడు. తమదేశంలోని జపావో ఐలాండ్‌ను అతడు భారీ ధరకు సొంతం చేసుకోబోతున్నాడు. అమ్మకందారుడితో రూ.64 కోట్లకు బేరం కుదిరిందని, త్వరలోనే నెయ్‌మర్ ఆ ఐలాండ్‌లో సేదతీరనున్నాడనే వార్తలు వినిపిస్తున్నాయి.ఆట ద్వారా కోట్ల రూపాయలు ఆర్జించిన అతడి పేరిట ఇప్పటికే ఎన్నో ఆస్తులు ఉన్నాయి. ఖరీదైన భవంతులు అతడు కొన్నాడు. ఇక కొత్తగా ద్వీపాన్ని కొనుగోలు చేసేందుకు



సిద్ధమవుతున్నాడు. ఇక జపావో ఐలాండ్ విషయానికొస్తే.. 6 ఎకరాల విస్తీర్ణంలో ఉంటుంది. ఒక ప్రధాన విల్లా, రెండు మాస్టర్ సూట్‌లు, సముద్రపు అందాల్ని వీక్షించేందుకు వీలుగా రెండు పెద్ద భవంతులు ఉన్నాయి. ఇవేకాకుండా ఒక చిన్నపాటి కొలను, హెలిక్యాప్టర్ దిగేందుకు వీలుగా ఖాళీ స్థలం జపావో ద్వీపం ప్రత్యేకతలు. బ్రెజిల్ జట్టులో కీలక ఆటగాడైన నెయ్‌మర్ పలు క్లబ్స్‌కు ఆడాడు. గతంలో పారిస్ సెయింట్ జర్మనీకి ప్రాతినిధ్యం వహించిన ఈ ఫార్వర్డ్ ప్లేయర్.. ఇప్పుడు సౌదీ అరేబియాకు చెందిన అల్ హిలాల్ కు ఆడుతున్నాడు. అయితే.. గాయం కారణంగా ఏడాది పాటు జాతీయ జట్టుకు దూరమ్యాడు.




Printed, published and Owned by Tarigoppula Mahender, Printers Karshak Art Printers,Hyderabad
and Published by office 2-6-376, Jaipuri Colony, Nagole Village, Uppal Mandal, District Ranga Reddy,Post GSI, 500068-Telangana
RNI No. APTEL/2012/46853. E Mail. ID: prajaswecha@gmail.com, Web Site, www.prajaswecha.com cell 9381910611,7989289492